క్లుప్తంగా

శానిటేషన్ మెటీరియల్ అందజేత



శానిటేషన్ మెటీరియల్‌తో సిబ్బంది

కోహెడ(హుస్నాబాద్): కోహెడ గ్రామ పంచాయితీ కార్మికులకు శానిటేషన్ మెటీరియల్‌ను ప్రత్యేకాధికారి సురేఖ అందజేశారు. స్టీల్ బ్యాంక్, సేంద్రియ ఎరువుల వాడకం వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ అనిల్ పాల్గొన్నారు.

పాముకాటుతో పాడి గేదె మృతి



మృతి చెందిన గేదె వద్ద బాధిత రైతు

చిన్నకోడూరు(సిద్దిపేట): పాము కాటుకు గురై పాడి గేదె మృతి చెందింది. ఈ సంఘటన మండల పరిధిలోని రామునిపట్లలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దేవుపల్లి రాజుకు చెందిన పాడి గేదెను రోజు మాదిరిగా పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. ఉదయం పాలు పితికేందుకు వెళ్లగా నురుగులు కక్కుతూ పడిపోయి ఉంది. సమాచారం అందుకున్న పశువైద్యులు వచ్చి పరీక్షించగా పాముకాటుకు గురై మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గేదె మృతితో సుమారు రూ.40 వేల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న జీవన్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మద్దూరు మండలం ధర్మారం, దూళ్మిట్ట మండలం కూటిగల్ గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాధిక, తహసీల్దార్ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, పార్టీ నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, దాసరి పద్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తిగా రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరిస్తున్న సిబ్బంది

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రిన్సిపాల్ నరేష్‌కుమార్ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 43 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ శ్రావణి సహకారంతో, ఆసుపత్రి సిబ్బంది టెక్నికల్ ఇన్చార్జి చంద్రం, ఆంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ,స్నాక్స్



దుబ్బాకలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్, స్నాక్స్ పంపిణీ

దుబ్బాక పట్టణంలో యంగ్ లేసర్ ఫ్రెండ్స్, మార్నింగ్ క్రికెట్ ఫ్రెండ్స్ యూత్‌ల ఆధ్వర్యంలో ఆదివారం మూడు వేల మంది విద్యార్థులకు వాటర్‌బాటిల్స్,స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూత్ సభ్యులు తెలిపారు.



గజ్వేల్: మున్సిఫ్ కోర్టు వద్ద జెండా వందనం చేస్తున్న జడ్జి ప్రియాంక



సిద్దిపేటరూరల్: కలెక్టరేట్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్

మురిసిన మువ్వన్నెలు

మువ్వన్నెలు మురిశాయి. ఊరూరా.. వాడవాడలా త్రివర్ణ శోభితమై రెపరెపలాడాయి. గణతంత్ర వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా సంబురంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అధికారులు, యువజన సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు: చిన్నారుల ర్యాలీ



సిద్దిపేటజోన్: మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు..



ములుగు(గజ్వేల్): ఎంపీపీ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ ఆర్‌కే శర్మ తదితరులు..



హుస్నాబాద్ డివిజన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ రామ్మూర్తి



చేర్యాల: కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తి శ్రావణి, తదితరులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన నర్సారెడ్డి



జగదేవ్‌పూర్ మండలం రాయవరంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఉపాధి హామీ కూలీలు



సిద్దిపేటజోన్: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్, సిబ్బంది



సిద్దిపేట మోటార్ రివైండింగ్ వర్కర్స్ యూనియన్.



సిద్దిపేట జోన్: న్యూస్ పేపర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్



కోహెడ అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయుల వేషధారణలో అంగన్‌వాడి విద్యార్థులు



మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థినుల నృత్య ప్రదర్శన



గజ్వేల్‌రూరల్: సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు తదితరులు..



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీజేపీ జిల్లా కార్యాలయంలో జెండాకు ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలి

బీఆర్ఎస్ నేత బాల్ నర్సయ్య

మద్దూరు(హుస్నాబాద్): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, దూళ్మిట్ట మండలాల ప్రజలు పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏఆర్ గార్డెన్‌లో ఉమ్మడి మద్దూరు మండల జేఏసీ అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కోసం ఈనెల 30న చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మహాధర్నా వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్‌గౌడ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, బీఆర్ఎస్ మద్దూరు, దూళ్మిట్ట మండలా అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మంద యాదగిరి, జేఏసీ నాయకులు సుందరగిరి పర్శరాములుగౌడ్, మంద సుమన్, వెంకట్‌గౌడ్, చంద్రమౌళి, తాళ్లపల్లి భిక్షపతి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

అపూర్వ సమ్మేళనం

మర్కూక్(గజ్వేల్): మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో 2000-2021 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఇప్పలగూడెంలోని ఓ ప్రైవేట్ అతిథిగృహంలో భేటీ అయ్యారు. పదో తరగతి పూర్తి చేసుకుని 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వారు ఒకే వేదికపై కలుసుకున్నారు. పరస్పరం ఆత్మీయంగా పలుకరించుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, రమేష్, అశోక్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కనుకరాణి, రజిని, రాధిక, రేఖ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఇప్పలగూడెంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సంక్షిప్త వార్తలు

◆ **కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడిగా బాలకిష్టయ్య**

హుస్నాబాద్: కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడిగా బాల కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత 22 సంవత్సరాల నుంచి 11 సార్లు బాలకిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకుంటు ఆ సంఘం సభ్యులు తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బాలకిష్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

◆ **వెండి మెడల్స్ బహూకరణ**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ఆదివారం వెండి మెడల్స్ బహూకరించి సన్మానించారు. గ్రామానికి చెందిన గోపి రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గోపి హరిబాబు ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1500 విలువ గల వెండి మెడల్స్ బహూకరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **మద్యం తాగి వాహనాలు నడపకూడదు**

సిద్దిపేటకమాన్: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని సిద్దిపేట ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పట్టణంలోని పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన నలుగురు వాహనదారులపై డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలో వారిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. వాహన తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు రాజిరెడ్డి, ఎం. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రాజేశ్, జగదీష్, గోపాల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

◆ **విజేతలకు బహుమతులు అందజేత**

సిద్దిపేటఅర్బన్: మండలంలోని ఎన్సాన్‌పల్లిలో సామాజికవేత్త బాల్‌రాజు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. టోర్నీలో గెలుపొందిన టీమ్ సభ్యులకు నిర్వాహకుడు కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన వంశీ టీంకు రూ. 8 వేలు, రన్నరప్‌గా నిలిచిన చంబర్ టీంకు రూ. 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, స్వామి, శేరి ఆంజనేయులు, కొలిమి బిక్షపతి, బాబు, సంతోష్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికాభివృద్ధికి.. ఇందిరా మహిళాశక్తి**

గజ్వేల్‌రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిలు అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఎంకే హోమ్ ఫుడ్స్ ఆర్గానిక్ క్యాటరింగ్, స్పెషల్ మీల్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మహిళలు స్వయం మార్గాలను ఎంచుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మెప్మా అధికారి సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **మాంసం విక్రయించిన వ్యాపారికి జరిమానా**

గజ్వేల్‌రూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం విక్రయించిన వ్యాపారికి జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలో మాంసాహార దుకాణాల వద్ద మాంసం విక్రయించకూడదంటూ శనివారం నోటీసులు ఇచ్చినప్పటికీ.. పట్టణానికి చెందిన జమాల్‌పూర్ శ్రీను మాంసం విక్రయించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

గజ్వేల్‌రూరల్: సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గిరిపల్లిలో లబ్ధిదారులకు మండల ప్రత్యేకాధికారి సువర్ణతో కలిసి ఆదివారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నవారిని ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతు భరోసా పథకం కింద 526, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 34, రేషన్ కార్డులు 140, ఇందిరమ్మ ఇళ్లు 217 మంది లబ్ధిదారులకు అందజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రవణ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో దయాకర్, ఏవో నాగరాజు, ఏపీవో సురేందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మిస్కిన్ పాల్గొన్నారు.

144 మందికి ఇందిరమ్మ ఇళ్లు

జగదేవ్‌పూర్(గజ్వేల్): అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగారెడ్డిపల్లిలో నాలుగు ప్రభుత్వ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. 144 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 23 మందికి రేషన్‌కార్డులు, 19 మందికి ఆత్మీయ భరోసా, 377 మందికి రైతుభరోసా మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వినయ్, తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ యాదగిరి, ఏఓ వసంతరావు, ఏపీఓ శైలజ పాల్గొన్నారు.

పోసాన్‌పల్లిలో..

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని పోసాన్‌పల్లి గ్రామంలోలబ్ధిదారులకు సంక్షేమ పథకాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వ్యవసాయ, రైతు కమిటీ సభ్యురాలు మార్కంటి భవాని అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేకాధికారి అహ్మద్, ఎంపీడీవో శ్రీనివాసవర్మ, మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ శ్వేత అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్‌అలీ, తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్, ఏపీఓ మంజుల, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, పాల్గొన్నారు.



గజ్వేల్‌రూరల్: గిరిపల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ తదితరులు

139 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు

హుస్నాబాద్‌రూరల్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసిన అందరికి మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 139 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 118 మందికి రేషన్‌కార్డులు, 46 మందికి ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం అంబర్‌పేటలో అధికారులు ఆదివారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజాపాలన సభలో మొదట సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం విన్పించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ బాల్‌రాజు, ఎంపీఓ ఖలీల్, ఏఓ శేషశయన, హౌజింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ సునీత, ఈజీఎస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కుందనపల్లిలో..

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం కుందనవానిపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అందజేశారు. కొత్త రేషన్ కార్డులు 59, పాత రేషన్ కార్డులో చేర్పులకు గాను 54 కార్డులు వచ్చాయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 40, ఇందిరమ్మ ఇళ్లు 152, రైతు భరోసా 276 ప్రొసీడింగ్‌ల పత్రాలను అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు.



జగదేవ్‌పూర్(గజ్వేల్): లబ్ధిదారులతో అధికారులు, నాయకులు

331 మందికి ప్రొసీడింగ్‌లు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని వీరాపూర్‌లో 331 మంది లబ్ధిదారులకు ఆదివారం ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు 97 మందికి, 11 మందికి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా 26 మందికి, రైతు భరోసా 201 మందికి మంజూరయ్యాయని మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ అంజయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ సంతోష్ పాల్గొన్నారు.

నిరాశ వద్దు

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జాబితాలో పేర్లు లేనివారు నిరాశకు గురి కావద్దని డీపీఓ, మండల స్పెషలాఫీసర్ దేవకీదేవి అన్నారు. ఆదివారం నాలుగు ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన నాగరాజుపల్లిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎల్ఈడీ ద్వారా ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కింద 360 మంది, ఆత్మీయ భరోసా కింద 16 మందిని, రేషన్‌కార్డు కోసం 94 మంది, ఇందిరమ్మ ఇంటి కోసం వంద మందిని ఎంపిక చేశామని అధికారుల చెప్పారు. అనంతరం వివిధ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.

రాజ్యాంగ ఫలాలు పేదలకు దక్కాలి

దుబ్బాక: పేదరికాన్ని సమూలంగా పారద్రోలినప్పుడే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుబ్బాక పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ ఫలాలు పేదలందరికి దక్కాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా పథకాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితారెడ్డి, కౌన్సిలర్లు , కమిషనర్ రమేష్‌కుమార్ ఉన్నారు.



దుబ్బాకలో గాంధీ విగ్రహం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ఆదర్శంగా దుబ్బాక

రాష్ట్రంలోనే దుబ్బాక మునిసిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలువడం సంతోషకరమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డులో కౌన్సిలర్ దేవలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్, కమాన్ ప్రారంభోత్సవం, పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే లచ్చపేట 10వ వార్డులో కౌన్సిలర్ బంగారయ్య ఆధ్వర్యంలో వార్డు కౌన్సిల్ కార్యాలయం, గంగపుత్ర సంఘం భవనం ప్రారంభించారు. అంగడి బజార్‌లో కూరగాయల మార్కెట్ షెడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.